This Question Paper contains 4 printed pages. **21T (A)**

# SOCIAL STUDIES, Paper-I

**(Telugu Version)**

Parts A and B

**Time : 2½ Hours** **Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part 'A'** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part 'B'** on the question paper itself and attach it to the answer book of **Part 'A'**.*
3. *Attach the given outline Map of India with the answer book of **Part 'A'**.*

---

## Part – A

***Time : 2 Hours*** ***Marks : 35***

### SECTION I

**5 × 2 = 10**

**సూచనలు :** 1) ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

### Group - A

**1.** నీటి సంరక్షణను మెరుగు పరచడానికి హివారే బజారు లో వ్యవసాయం లో ఏ పద్ధతుల పై నియంత్రణ విధించారు?

**2.** స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో మానవ జీవన శైలి ఏలా మారింది?

**3.** ఈ క్రింది పేరా చదివి ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

ప్రపంచంలో అత్యధిక జనసాంద్రత గల దేశాలలో భారతదేశం ఒకటి. 2011 లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకు 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమ బెంగాల్ లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్ లో 13 వరకు ఉన్నాయి.

**Q.** పశ్చిమ బెంగాల్ లో జనసాంద్రత ఎక్కువగా ఉండుటానికి, అరుణాచల్ ప్రదేశ్ లో జనసాంద్రత తక్కువగా ఉండటానికి గల కారణాలు ఏమిటి?

**4.** గ్రామీణ ప్రాంతం నుంచి వలస వచ్చిన కార్మికులు ఏ రకమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.

## Group - B

5. వాతావరణ మార్పు ప్రభావం అన్ని దేశాల పై ఉంటుందని ఎందుకనుకుంటున్నారు?

6. ఉత్పత్తిని చేపట్టటానికి, దానిని నియంత్రించుటానికి లేదా ఇతర దేశాలలో స్థిరపడటానికి బహుళ జాతి సంస్థలు అవలంబించే విధానాలు ఏమిటి?

7. క్రింది పట్టికను పరిశీలించి, దిగువ నివ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూలజాతీయ ఉత్పత్తి |
| వ్యవస్థీకృత | 8 | 50 |
| అవ్యవస్థీకృత | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |

a) అవ్యవస్థీకృత రంగం లో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతం ఎంత?

b) ఏ రంగం లో వారికి మంచి ఉద్యోగ భద్రత ఉంటుంది?

8. ప్రపంచ బ్యాంకు యొక్క 'ప్రపంచ అభివృద్ధి నివేదిక (2012)' వివిధ దేశాలను ఎలా వర్గీకరించిందో తెలుపుము.

## SECTION II $4 \times 1 = 4$

**సూచనలు** : 1) క్రింది ఆరు ప్రశ్నలలో ఏవేని **నాలుగు** ప్రశ్నలకు **ఒకటి లేదా రెండు** వాక్యములలో సమాధానములు వ్రాయుము.

2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

9. 'సుస్థిర అభివృద్ధి' అనగానేమి?

10. SEZ ను విస్తరించుము.

11. అల్ప ఉపాధి అనగానేమి.

12. 'గంగా' నది ఏ రెండు నదుల కలయిక వలన ఏర్పడినది?

13. పోషక ఆహార ధాన్యాలకు రెండు ఉదాహరణలు వ్రాయుము.

14. 'కోపి' అనగానేమి?

## SECTION III

4 x 4 = 16

సూచనలు : 1) ప్రతి గ్రూపు నుండి రెండేసి ప్రశ్నలకు తగ్గకుండా **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.


2) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### Group - A

15. తూర్పు తీరమైదానము, పడమటి తీరమైదానముల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?

16. క్రింద ఇవ్వబడిన గ్రాఫ్ ఆధారంగా దిగువ నివ్వబడిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

భారతదేశ జనాభా : స్త్రీ–పురుష నిష్పత్తి




a) స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్ని పర్యాయములు జనగణన జరిగినది?

b) 'స్త్రీ, పురుష నిష్పత్తి' అనగా నీవు ఏమి అర్థం చేసుకున్నావు?

c) లింగ నిష్పత్తి తక్కువగా ఉండటానికి ఏవైన రెండు కారణాలు తెలపండి.

d) మెరుగైన లింగ నిష్పత్తి ఏ సం॥లో నమోదు అయింది?

17. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు వివరించండి.

18. వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భ జలాల వినియోగాన్ని సమర్థించే, వ్యతిరేకించే వాదనలు పేర్కొనండి.

## Group - B

19. క్రింద ఇవ్వబడిన పట్టికను చదివి దిగువన ఉన్న ప్రశ్నలకు సమాధానము వ్రాయండి.

పట్టిక : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

a) అక్షరాస్యత శాతం అంటే ఏమిటి?

b) నికర హాజరు శాతం ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది?

c) హిమాచల్ ప్రదేశలో అక్షరాస్యత అధికంగా ఉండటానికి గలకారణ మేమి?

d) శిశు మరణాలు తక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

20. భారత దేశ దక్షిణాది రాష్ట్రాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ బాగుందని అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థను అందరికి వర్తింపచేసిన రాష్ట్రాలు కావటము గమనించవలసిన విషయం. ఇవి అందరికి తక్కువ ధరలలో ఆహార ధాన్యాలను అందించాయి. ఇందుకు విరుద్ధంగా ఇతర రాష్ట్రాలు పేదవాళ్ళను గుర్తించి ఆహారధాన్యాలను పేదలకు, పేదలు కాని వాళ్ళకు వేరువేరు ధరలకు అమ్మాయి. పేదలలో కూడ అత్యంత పేదలకు కూడ వేరే హక్కులు ఉన్నాయి. వాళ్ళకు అందించే మొతాదు వేరు.

Q. ప్రజా పంపిణీ వ్యవస్థకు, ఆహార భద్రతకు మధ్యగల సంబంధాన్ని వివరించండి.

21. పట్టణ ప్రాంతాలలో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం. గ్రామీణ ప్రాంతం లో భూ వినియోగానికి పట్టణ ప్రాంతాలలో భూవినియోగానికి మధ్యగల తేడా ఏమిటి?

22. అవ్యవస్థీకృత రంగం లో కార్మికులకు ఈ క్రింది అంశాలలో రక్షణ కావాలి. కూలీ, భద్రత, వైద్యం : ఉదాహరణ లతో వివరించండి.

## SECTION IV

5 × 1 = 5

సూచన : మీ కివ్వబడిన భారత దేశ పటంలో క్రింది ప్రాంతాలను గుర్తించుము.

1) రాన్ ఆఫ్ కచ్ 2) బంగాళా ఖాతము 3) న్యూఢిల్లీ

4) ఉదగమండలం 5) కృష్ణా నది

లేక

1) అరుణాచల్ ప్రదేశ్ 2) బీహార్ 3) నర్మదా నది

4) తూర్పు కనుమలు 5) కొడైకెనాల్